


# నా చిన్ని రబ్బరు

కలువకొలను సదానంద

బాలూ రబ్బరు కొనుక్కున్నాడు.

రబ్బరు వాడికి చాలా ముఖ్యమైన వస్తువు.

ఆరోజు పంతులుగారు సైన్సు నోట్సులో సీతాకోక చిలుక జీవితదశలు బొమ్మ వేసుకు రమ్మన్నారు.

బాలూ ఇంటికి వచ్చి పెన్సిలుతో బొమ్మ గీశాడు. సీతాకోక చిలుకను గీస్తే గండబేరుండ పక్షి అయింది. రేపు పంతులు గారు 'ఓరి బడుద్ధాయ్...' అంటారు గదా? అలా అనిపించుకోవడం వాడికి ఇష్టం లేదు. బొమ్మ తుడిచివేసి మళ్లీ వేయాలంటే, రబ్బరు కావాలి!

వాడి దగ్గర రబ్బరు ఉంటే గదా? అదేం పాడో, ఎన్ని రబ్బర్లు కొన్నా, ఒక్కటీ ఉండదు. పావలా ఇచ్చి, చిన్నరబ్బరొకటి కొన్నారు. బాలూ దాన్ని జేబులో వేసుకొని, స్నేహితులతో సాయంకాలమంతా ఆటలాడుకుని, ఇంటికొచ్చి అన్నం తిని పడుకున్నాడు. బొమ్మ సంగతి రేపు చూసుకుందాంలే అనుకుని నిద్రపోయాడు.

అర్ధరాత్రి హఠాత్తుగా మెలకువ వచ్చింది. జేబులో చెయ్యివేసి చూడగా, రబ్బరు లేదు. తాను నిద్రపోతున్న సమయంలో ఎవరో వచ్చి తన జేబులో చెయ్యిపెట్టి రబ్బరు తీసకుపోయినట్లు

లీలగా గుర్తుకు వచ్చింది. వెంటనే పైకి లేచాడు. తలుపులు తెరిచి చూశాడు. చిమ్మ చీకటి!

చిన్న కుర్రాడైనా, బాలూ మహాధైర్యవంతుడు. మేజా సొరుగు లాగి టార్చిలైటు అందుకున్నాడు వాడు. చప్పుడు కాకుండా ఇంట్లో నుంచి బయటకు వచ్చాడు. టార్చివేసి చూశాడు. ఎవ్వరూ కనిపించలేదు. సన్నగా, వాన పడుతూ ఉంది. నేల మీద పెద్దపెద్ద అడుగుజాడలు కనిపించాయి.

ఎవడో వచ్చి తన రబ్బరు దొంగిలించుకు పోయాడని అర్థమైపోయింది బాలుకు. రబ్బరు లేకపోతే ఉదయం పంతులుగారి దగ్గర చీవాట్లు తప్పవు. ఏమైనా సరే, తన రబ్బరును తిరిగి సంపాదించు కోవాలి!

బాలూ టార్చి వేసుకుంటూ ఆ అడుగుజాడల వెంబడి నడిచిపోయాడు. ఊరు దాటుకున్నాడు. పొలాలు దాటుకున్నాడు. చిట్టడివి దాటుకున్నాడు. అలా పోగా పోగా, ఒక పెద్ద కొండ వచ్చింది.

ఆ కొండ మీద ఒక పెద్దకోట కనిపిస్తూ ఉంది. కోట మీద దివిటీలు వెలుగుతున్నాయి. కోట లోపలి నుండి ఎవరిదో కమ్మనిపాట వినిపిస్తూ ఉంది.

బాలూ కొండమీదికి ఎక్కి, ఆ కోట లోపల అడుగుపెట్టాడు. లోపల ఒక పెద్ద హాలులో ఒక మహాకాయుడు ఒక పెద్ద రాతిగుండు మీద కూర్చుని ఉన్నాడు. వాడి ధోవతీ, లాల్చీ, కండువా, టోపీ చాలా చిత్రంగా ఉన్నాయి. మొదట చూసినప్పుడు అవన్నీ తెల్లగా ఉన్నాయి. క్షణకాలం తర్వాత అవి పసుపచ్చగా మారాయి. ఆ వెంటనే ఎర్రరంగులోకి మారాయి. మరుక్షణం గులాబీ రంగు. ఆ తర్వాత కాషాయం... ఒక్కటికాదు... లెక్కపెట్టలేనన్ని! ఇలా క్షణక్షణమై రంగులు మారుతూనే ఉన్నాయి. వాడి వెనక గోడ మీద గొప్ప గొప్ప నాయకుల పటాలున్నాయి.

ఒక చేతిలో సారాయిదుత్త, మరో చేతిలో ఉడికిన కోడీ పట్టుకున్నారు. ''వ్వారెవ్వా! ఏమీ మజా!'' అని మాటిమాటికీ కేకలు పెడుతున్నాడు. వాడి ముందర పాలరాతి బొమ్మ ఒకటి పాటపాడుతూ నృత్యం చేస్తున్నది.

బాలూ ధైర్యంగా వెళ్లి, మహాకాయుడి ముందర నిలబడ్డాడు. మహాకాయుడు గుడ్లు వెళ్లబెట్టి బాలూ వైపు చూసి, ''నువ్వట్రా? ఇంత దూరం వచ్చావా?'' అంటూ బిగ్గరగా నవ్వాడు.

''ఎవరు నువ్వు?'' అన్నాడు బాలూ.

''నన్నే ఎరుగవా? నేను దానవేంద్రుణ్ణి!''

''అంటే?''

''రాక్షస రాజుని!''

''రాక్షసుడివైతే, కోరలూ కొమ్ములూ ఉండాలి

## ఎంత మంచి దొంగో!



దొంగలందరూ చెడ్డవాళ్లు కాదు, వాళ్ళల్లో మంచి వాళ్లు కూడా ఉంటారు...అని నిరూపించాడు ఈ దొంగ. దొంగతనానికి వచ్చి, చివరికి పశ్చాత్తాపంతో తన సెల్ ఫోన్ నుంచే ఫోన్ చేసి పోలీలసులకు లొంగిపోయిన దొంగగారి కథ ఇది.

తకాషా ఒవాడా అనే దొంగ జపాన్‌లోని ఓ స్టోర్ లోకి చేతిలో కర్రతో ప్రవేశించి, కొంత హడావుడి సృష్టించాడు. రావడం రావడంతోనే ఆ దొంగ క్యాషియర్ దగ్గరకు వెళ్లి అప్పటి వరకూ వసూలైన నగదును బాక్స్ లోంచి తీసి ఇమ్మని డిమాండ్ చేశాడు. క్యాష్‌ను ఇవ్వడానికి క్యాషియర్ నిరాకరించింది. కొద్ది సేపు వారిద్దరి మధ్యా వాగ్వివాదం జరిగింది. క్యాషియర్ అన్న మాటలకి ఆ దొంగగారు చివరి నిమిషంలో తన మనసు మార్చుకున్నాడు. ఆ స్టోర్‌లో దొంగతనం చేయకూడదని నిర్ధారించుకొని, తన సెల్ ఫోన్ నుంచే పోలీసులకి ఫోన్ చేసి స్వచ్ఛందంగా లొంగిపోయాడు. నాటక ఫక్కీలో జరిగిన ఈ తతంగాన్ని స్టోర్‌లోని వినియోగదారులు కళ్ళప్పగించి చూస్తూ ఉండిపోయారు. చివరికి దొంగ పోలీసులకు లొంగిపోయి, కథ సుఖాంతం కావడంతో అందరూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు.


Divalli Greetings

Dr. K.V. Rao, Chairman

KVR INDUSTRIES LIMITED

SRI LAKSHMI SRINIVASA MODERN RICE MILL

RATNAM JUTE PRIVATE LIMITED

KVR INFRASTRUCTURE DEVELOPMENT (P) LTD.,

KVR INDUSTRIES LIMITED

(Mfg.of Writing, Printing & News Print Paper)

SARASANAPALLI (Vil), Regidiamadalavalasa (Mdl), Srikakulam (Dist) A.P.

Ph:08941- 233035,36,37. E-mail: kvrindustries@gmail.com

SRI LAKSHMI SRINIVASA JUTE MILLS LIMITED

UNITS RAJAM,VIZIANAGARAM & BOBBILI

(Mfg. of, Jute Twine/Yarn, Fine Yarn - Export Quality & Gunnies)

e-mail:slsjtm@yahoo.co.in

| UNIT RAJAM : | UNIT ARUNA : | UNIT EAST COAST : | UNIT BOBBILI : |
|---|---|---|---|
| Bobbili Road, **Rajam.** | V.T Agraharam, **Vizianagaram.** | Contonment, **Vizianagaram.** | V.C.P Road, **Bobbili.** |
| Ph:08941-251108,251009 | Ph:08922-255715,716 | Ph:08922-276736,277365 | Ph:08944-255353 |
| Fax:- 08941-251308 | Fax:08922-255032 | Fax:08922-234561 | Fax:08944-255352 |
| e-mail:-slsjml_rajam@yahoo.in | e-mail:slsjml_aruna@yahoo.in | e-mail:slsjml_eastcoast@yahoo.in | e-mail:slsjml_bobbili@yahoo.in |

గానీ, ఈ రంగులు మారే బట్టలేమిటి?''

రాక్షసుడు తన బట్టల వైపు గర్వంగా చూసుకున్నాడు. ''కలికాలపు రాక్షసులు ఇలాగే ఉంటారురా బిడ్డా! ఊసర వెల్లుల్లా రంగులు మారటం మా స్వభావం మరి!'' అన్నాడు.

''సారాయి తాగుతావా?'' అని మర్యాద చేశాడు.

''ఛీ ఛీ!'' అన్నాడు బాలూ.

''పోనీ, ఉడకేసిన కోడి తిను''

''ఊహు!''

''మరైతే, ఇంత దూరం శ్రమపడి ఎందుకొచ్చావ్?''

''నువ్వు నా రబ్బరు చూశావా?''

''ఔను, నేనే తీసుకొచ్చాను''

''నీ కెందుకు అది?''

రాక్షసుడు కోట దద్దరిల్లేలా నవ్వాడు. జేబులోని రబ్బరును చేతిలోకి తీసుకున్నాడు. ''ఎందుకో చెప్పమంటావా? ఇది మహిమ కల రబ్బరు. దీనికోసం లోకమంతా వెతికాను. చివరికి నీ దగ్గర దొరికింది. లోకంలో మంచి అనేది ఎక్కడా ఉండకూడదు. లోకంలో అది ఎక్కడున్నా సరే, ఈ రబ్బరుతో తుడిచి పారేస్తాను''.

బాలూ హడలిపోయాడు. ''అయ్యో! అంత ఘోరానికి పాల్పడతావా? .. వద్దు!... మంచిని తుడిచి వేయకు!'' అని అరిచాడు.

రాక్షసుడు పగలబడి నవ్వాడు.

''ఆ రబ్బరు తప్పులు తుడుచుకోటానికి కావాలి. నా రబ్బరు నాకిచ్చేయవూ?'' అని బతిమాలు కున్నాడు బాలూ.

''ఇవ్వనురా! ఇంత కష్టపడి దీన్ని తీసుకొచ్చింది ఎందుకూ? మళ్లీ నీకిచ్చెయ్యటానికా? పోపో!''

''ఇవ్వకపోతే నేనే లాక్కుంటాను'' అంటూ బాలూ రాక్షసుడి పొట్ట మీదికి ఎగబడ్డాడు.

వెంటనే ''ఎవరక్కడ?'' అన్నాడు రాక్షసుడు. ఇద్దరు భటులు పరుగెత్తుకు వచ్చారు.

''ఈ కుర్రకుంకను లాక్కెళ్లి బంధింపుడు'' అన్నాడు రాక్షసుడు.

వాళ్లిద్దరూ బాలూను లాక్కుపోయి చెరసాలలో పెట్టి, తాళం వేసి వెళ్లిపోయారు.

బాలూ ఏడుస్తూ ఓ మూల కూర్చున్నాడు. తన రబ్బరు రాక్షసుడి చేతిలో పడిందే. వాడు ప్రపంచంలో ఉండే ఒప్పుల్ని తుడిచివేస్తాడే అని బెంగపడిపోయాడు. అలా జరగకుండా తానేదైనా సాహసం చేస్తే బాగుండుననిపించింది. ఉన్నట్లుండి కటకటాల వైపు చూశాడు. వాడి ముఖం సంతోషంతో విప్పారింది. కటకటాలు ఒకదాని కొకటి దూరదూరంగా ఉన్నాయి. వాటి సందులో తాను దూరిపోవచ్చు. ఈ రాక్షసుడికి అంత పెద్ద ఒళ్లు ఉంది కానీ, బుద్ధి పిసరంతైనా లేదు.

బాలూ పైకి లేచి కటకటాల సందులో దూరి బయటపడ్డాడు. అటువంటి చెరసాల గదులు చాలా ఉన్నాయి అక్కడ. వాటిలో ఎందరో ఖైదీలున్నారు. కొందరు నిద్రపోతున్నారు. కొందరు కూని రాగాలు తీస్తున్నారు. కొందరు పులీ, మేకా ఆడుకుంటున్నారు. కొందరు భజన చేస్తున్నారు.

''ఖైదీలండోయ్!'' అన్నాడు బాలూ..

కొందరు వాడివైపు తిరిగి చూశారు.

''రాక్షసుడు నా రబ్బరు లాక్కున్నాడు. లోకంలోని మంచినంతా తుడిచేస్తాడట! ఇవ్వమంటే, ససేమిరా అంటున్నారు. ఉపాయం చెప్పరూ?''

''వాడి బొందిలో ప్రాణం ఉన్నంత వరకూ వాడి నుంచి ఎవరూ ఏదీ లాక్కోలేరు'' అన్నాడు ఒక ఖైదీ.

''వాడి ప్రాణం ఎక్కడుందో మీ కెవరికైనా తెలుసా?''

''తెలియకేం? అది బహిరంగ రహస్యమే కదా!''

''ఆ రహస్యం నాకు చెప్పి పుణ్యం కట్టుకోరూ?''

''కోటపై అంతస్తులో ఒక పెద్ద కుర్చీ ఉంది. వాడు రాత్రంతా తిని, తాగి, తెల్లవారు జామున వెళ్లి ఆ కుర్చీలో కూర్చుంటాడు. లేకుంటే వాడికి నిద్రపట్టదు. ఆ కుర్చీని లాగేస్తే వాడు ఠారుమని చస్తాడు. మేమంతా వాడి కుర్చీలాగెయ్యాలని వచ్చి, దొరికిపోయిన వాళ్లమే!''

''ఇప్పుడు నా దగ్గర గొడ్డలి ఒకటుంటే బాగుణ్ణు''

''వెళ్లి వంటింట్లో వెతుకు, మాంసం నరికే కత్తి ఉంటుందేమో!'' అని సలహా ఇచ్చాడు ఒక ఖైదీ.

బాలూ వంటిల్లు వెతుక్కుంటూ వెళ్లాడు. వంటింట్లో ఓ పెద్ద కత్తి దొరికింది. దాన్ని తీసి భుజం మీద పెట్టుకుని, మెట్లన్నీ ఎక్కి పై అంతస్తుకు వెళ్లాడు. అక్కడ హాలులో – ఖైదీలు చెప్పిన పెద్ద కుర్చీ ఉంది. బాలూ కత్తితో కుర్చీ వెనక్కాలు ఒకటి నరికేశాడు. ఒక స్తంభం వెనక దాక్కుని, రాక్షసుడి రాకకోసం ఎదురు చూడసాగాడు.

కొంతసేపటికి రాక్షసుడు తాగుడు మైకంతో, నిద్ర మత్తుతో తూలుతూ వచ్చి కుర్చీలో కూల బడ్డాడు. అంతే! కుర్చీతో బాటు వెనక్కి విరుచుకు పడిపోయి, ఠారుమని చచ్చాడు.

''అరే! ఇంత సులభంగా చచ్చిపోయాడే!'' అని ఆశ్చర్య పడిపోయాడు బాలూ. రాక్షసుడి సేవకులందరూ బాలూకు వంగి వంగి సలాములు చేశారు.


చెరసాలలో ఉన్న ఖైదీలందరినీ విడిపించేవాడు బాలూ. తన రబ్బరు తీసుకుని చీకట్లో టార్చి వేసుకుంటూ భద్రంగా ఇల్లు చేరుకున్నాడు. ఇంట్లో అందరూ నిద్రపోతున్నారు. బాలూ తలుపు గొళ్లెం పెట్టి, ఏమీ జరగనట్లు పడుకుని ముసుగుతున్నాడు.

రాక్షసుడి గుప్పిట్లో నుండి రబ్బరును విడిపించేశాడు తాను. శాంతిభద్రతలకు ప్రమాదం తప్పి పోయింది. బాలూ హాయిగా నిద్రపోయాడు. తెల్లవారి నిద్ర మేల్కొని జేబులో చెయ్యివేసి చూశాడు.

''నా చిన్న రబ్బరు నా దగ్గరే ఉంది'' అనుకున్నాడు తృప్తిగా.

*

కలువకొలను సదానంద
08585 -222723



## మొసలిని చంపిన బుడతడు...

**బొ**మ్మలతో, తోటిపిల్లలతో ఆడుకునే వయసు అది. ఆటపాటలు, ఆకలేస్తే భోజనం తప్పించి చీకుచింతాలేని బాల్యం. సాధారణంగా ఐదు సంవత్సరాల పిల్లలు తమ తోటి పిల్లలతో ఆట పాటలు తప్పించి మరో దాని వైపు దృష్టి పెట్టరు. కానీ ఈ పిల్లవాడు మాత్రం తోటివారితో ఆడుకోకుండా తండ్రితో కలిసి వేటకు బయలుదేరాడు. వెళ్లినవాడు వేటను చూస్తూ కూర్చోకుండా ఓ మొసలిని చంపేశాడు. ఇంటా, బయటా అందరి మెప్పును పొందిన ఈ చిన్నారి విశేషాలు...

టెక్సాస్‌కు చెందిన సిమాన్ హుఫీస్ అనే ఐదుసంవత్సరాల పిల్లవాడు తన తండ్రితో కలిసి వేటకి బయలుదేరాడు. తన కన్నా సుమారు 20 రెట్లు బరువయిన మొసలిని షాట్‌గన్‌తో షూట్ చేసి చంపేశాడు. ఈ సందర్భంగా సిమాన్ మాట్లాడుతూ ఆ మొసలిని చూడగానే రెండు నిమిషాలు భయం వేసింది. ఆ తరువాత ధైర్యం వచ్చింది. వెంటనే షాట్‌గన్‌తో దాన్ని షూట్ చేసి చంపేశాను అంటూ చెప్పాడు. నా సాహసానికి నా స్నేహితులందరూ విస్తుపోయారు. అసలు నా నాల్గవ యేట నుంచి గన్‌తో షూట్ చేయడం నేర్చుకున్నాను. అందువల్ల నాకు ఈ మొసలిని చంపడం పెద్ద కష్టం అనిపించలేదు అని అన్నాడు. అంతే కాదు తనకు డ్రైవింగ్ కూడా బాగా తెలుసు అంటూ గర్వంగా చెప్పాడు. ఈ మొసలి కన్నా బరువైన, పెద్దదయిన మొసలిని చంపాలన్నదే తన ధ్యేయమని చెప్పాడు.